**సాగర్ బోర్ వెల్స్**

సరసమైన ధరలకు మీరు మెచ్చే విధంగా మీ నీటి అవసరాలు తీర్చేందుకు బోర్లు వేయబడును.

సంప్రదించండి: సాగర్ బోర్ వెల్స్

గౌతం బుద్ధా రోడ్, మంగళగిరి

బ్రాంచి ఆఫీస్: గుంటూరు,విజయవాడ

ఫోన్ :7981075683, 9652246869

# రాజధాని వార్తలు

## RAJADHANI VARTALU

We Urge Immediate Ceasefire in Gaza - Hussain Khan Rajadhani Vartalu

అమరావతి, సంపుట(Vol) : 5 సంచిక (Issue): 173, పేజీలు (Pages) :4 ఆంధ్రప్రదేశ్ 'రాజధాని' తొలి తెలుగు దిన పత్రిక(Andhra Pradesh Capital's First Telugu Daily) వెల: 2 శుక్రవారం, 08-12-2023

9440662699 rajadhanivartalu X rajadhaniv www.rajadhanivartalu.com Postal Regd No: GTR/84/2019-21 RNI: APTEL/2019/77985 స్థాపితం:2015




తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రిగా అనుముల రేవంత్ రెడ్డి హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో ప్రమాణ స్వీకారం చేశారు. అనంతరం జరిగిన సభలో ప్రసంగించారు.

# తిరుపతి, బాపట్ల జిల్లాల పర్యటనకు బయల్దేరిన సీఎం వైయస్ జగన్

తాడేపల్లి: ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి తిరుపతి, బాపట్ల జిల్లాల పర్యటనకు బయల్దేరారు. మిచౌంగ్ తుపాను ప్రభావిత ప్రాంతాల్లో పర్యటన నిమిత్తం తొలుత తిరుపతి జిల్లా వాకాడు మండలం బాలిరెడ్డి పాలెం వెళ్తారు. అక్కడ స్వర్ణముఖి నది కట్ట తెగి నష్టపోయిన ప్రాంతాలను పరిశీలించనున్నారు. అనంతరం బాపట్ల జిల్లా మరుప్రోలువారిపాలెం చేరుకుంటారు. వరద బాధితులతో మాట్లాడనున్నారు. తర్వాత కర్లపాలెం మండలం పాతనందాయపాలెం చేరుకుని బాధిత రైతును పరామర్శించనున్నారు. అనంతరం బుద్దాంలో దెబ్బతిన్న వరి పంటను పరిశీలించి రైతులతో ముఖ్యమంత్రి వైయస్ జగన్ సమావేశం కానున్నారు.



**గంటల్లో 20 వేల కాంగ్రెస్ కండువాల అమ్మకం**



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** తెలంగాణా లో కాంగ్రెస్ విజయం సాధించడంతో ఆపార్టీ శ్రేణులు ఫుల్ జోష్ లో ఉన్నాయి. వచ్చే పోయే వారితో గాంధీ భవన్ కిటకిట లాడుతోంది. జగన్నాథ్ అనే వ్యక్తి కొన్ని గంటల్లో అక్కడ 20 వేల కాంగ్రెస్ కండువాలు అమ్మి రికార్డు నెలకొల్పాడు. చాలా ఏళ్ల తర్వాత గాంధీ భవన్ లో సందడి చూస్తున్నామని స్థానికులు చెబుతున్నారు.

RAJADHANIVARTALU.COM

# ఢిల్లీలో భద్రత కట్టుదిట్టం



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** సిక్స్ ఫర్ జస్టిస్ ఉగ్ర సంస్థ చీఫ్ గురుపత్వంత్ సింగ్ పన్నూ భారత పార్లమెంటుపై దాడి చేస్తామని బెదిరించడంతో ఢిల్లీలో భద్రతను కట్టుదిట్టం చేశారు. అమెరికాలో భారత్ తనపై చేపట్టిన హత్య కుట్ర విఫలమైందని ఆయన ఒక వీడియో విడుదల చేశారు. డిసెంబరు 13 లేదా అంతకుముందే పార్లమెంటుపై దాడిచేస్తామంటూ ఆ వీడియోలో తెలిపారు. డిసెంబరు 2 నుంచి 22 వరకు శీతాకాలం పార్లమెంటు సమావేశాలు జరుగుతాయి. ఢిల్లీలో శాంతి భద్రతలకు ఎటువంటి భంగం వాటిల్లకుండా చర్యలు చేపట్టామని సీనియర్ పోలీస్ అధికారి ఒకరు వెల్లడించారు.

## ఎఫ్ బీ ఐ చీఫ్ భారత పర్యటన



అమెరిక ఫెడరల్ బ్యూరో ఆఫ్ ఇన్వెస్టిగేషన్ డైరెక్టర్ క్రిష్టోఫర్ వచ్చే వారం భారత్ కు రానున్నారు. నిషేధిత ఉగ్రవాద సంస్థ 'సిక్స్ ఫర్ జస్టిస్' ఫౌండర్ గురు పత్వంత్ సింగ్ పొన్నుం ను అమెరికాలో హత్య చేయడానికి నిఖిల్ గుప్తా, మరొక భారత అధికారి కుట్ర జరిపారని అమెరిక న్యాయవాదులు మన్హట్టన్ కోర్టులో తెలిపారు. వైట్ హౌస్ కూడా దీనిని నిర్ధారిస్తూ ప్రకటన చేసింది. ఈ విషయంపై జాతీయ దర్యాప్తు సంస్థ చీఫ్ దినకర్ గుప్తాతో ఆయన చర్చిస్తారు.

2 bedroom 2bath Apartments for sale

Attractive Very attractive price

Location: Mangalagiri, AP

Call - 9440662699

# తెలంగాణ మంత్రులు-శాఖలు

**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:**



**మల్లు బట్టి విక్రమార్క (రెవన్యూ శాఖ డిప్యూటీ సీఎం,)** ఖమ్మం జిల్లాలోని మధిర నుంచి వరుసగా నాలుగోసారి ఆయన కాంగ్రెస్ ఎమ్మెల్యేగా గెలిచారు. మునిపటి అసెంబ్లీలో సీఎల్పీ లీడర్ గా పనిచేశారు. 36 అసెంబ్లీ నియోజక వర్గాల్లో 1,400 కిమీ పాదయాత్ర చేపట్టి కాంగ్రెస్ విజయానికి బాటలు వేశారు. 2009లో మొదటిసారి ఎమ్మెల్యే అయ్యారు. చీఫ్ విప్ గా 2009 నుంచి 2011 వరకు పనిచేశారు. 2014 2018,2023 ల్లో వరుసగా విజయం సాధించారు.



**ఉత్తమ్ కుమార్ రెడ్డి (హోం మంత్రి )**

భారత వైమానిక దళంలో పైలెట్ గా పనిచేసిన ఉత్తమ కుమార్ రెడ్డి ఆరు సార్లు ఎ మ్మెల్యేగా ఎన్నికయ్యారు. కోదాడ అసెంబీ నియోజక వర్గం నుంచి 1999 నుంచి 2009 వరకు ఎమ్మెల్యేగా ఉన్నారు. రోషయ్య, కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రులుగా ఉన్న సమయంలో ఆయన హౌసింగ్ మినిస్టర్ గా ఉ న్నారు. టీపీసీసీ చీఫ్ గా ఆరేళ్లు అంటే 2015 ఫిబ్రవరి నుంచి 2021 జూన్ వరకు పనిచేశారు. 2018లో హుజూర్ నగర్ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందగా, 2019లో హైకమాండు ఆదేశం మేరకు ఆయన నల్గొండ లోక్ సభ స్థానానికి పోటీ చేసి విజయం సాధించారు. ఆయన భార్య పద్మావతి కోదాడ నుంచి ఎమ్మెల్యేగా గెలిచారు.



**కోమటి రెడ్డి వెంకట రెడ్డి (పురపాలక శాఖ మంత్రి)**

వెంకటరెడ్డినాలుగు సార్లు ఐదుసార్లు ఎమ్మెల్యేగా భువన గిరి నుంచి ఎంపీగా విజయం సాధించారు. వైఎస్ రాజశేఖర్ ప్రభుత్వంలో ఐటీ మినిస్టర్ గా ఉన్నారు. 2018లో నల్గొండ నుంచి ఓడిపోయినప్పటికీ భువనగిరి ఎంపీగా గెలిచారు. ఆయన సోదరుడు రాజ్ గోపాల్ రెడ్డి మునుగొండ నుంచి ఎమ్మెల్యేగా గెలుపొందారు.

**పొన్నం ప్రభాకర్ (బీసీ సంక్షేమశాఖ మంత్రి)**



ప్రభాకర్ మొదటి నుంచి కాంగ్రెస్ తో అనుబంధం కలిగి ఉ న్నారు. 2009లో కరీంనగర్ నుంచి ఎంపీగా గెలుపొందారు. టీపీసీసీ వర్కింగ్ ప్రసిడెంట్ గా కూడా పనిచేశారు. ప్రస్తుతం హుస్నాబాద్ నుంచి ఎమ్మెల్యేగా విజయం సాధించారు.



**దాన్సారి అనసూయ (గిరిజన సంక్షేమ శాఖ మంత్రి)**

సీతక్కగా పాపులర్ అయిన అనసూయ 14 ఏళ్లకే జనశక్తి నక్సల్ గ్రూపులో చేరింది. 2009లో ఆమె తెలుగుదేశం పార్టీ నుంచి ములుగులో పోటీ చేసి గెలుపొందింది. 2014లో ఆమె ఓడిపోగా, 2018లో కాంగ్రెస్ అభ్యర్థిగా గెలిచింది. 2023లో మళ్లీ ములుగు నుంచే గెలిచారు.



**సి. దామోదర్ రాజ నర్సింహ (ఆరోగ్య శాఖ మంత్రి)**

సమైఖ్య ఆంధ్రప్రదేశ్ లో రాజనర్సింహ డిప్యూటీ చీఫ్ మినిస్టర్ గా 2011 నుంచి 2014 వరకు పనిచేశారు. ఆధోల్ నియోజక వర్గం నుంచి మూడు సార్లు ఎమ్మెల్యేగా గెలిచారు. ఉన్నత విద్య, వ్యవసాయశాఖ మంత్రిగా సేవలందించారు.



**డి. శ్రీధర్ బాబు (ఆర్థిక మంత్రి)**

మంథాని నుంచి ఐదుసార్లు ఎమ్మెల్యేగా గెలుపొందిన ఆయన ఉ మ్మడి ఆంధ్రప్రదేశ్ లో సివిల్ సరఫరాతోపాటు అనేక శాఖల్లో మంత్రిగా పనిచేశారు. తెలంగాణ నుంచి కాంగ్రెస్ సీనియర్ నాయకుడిగా ఏఐసీసీ కార్యదర్శిగాను పనిచేశారు.



**తుమ్మల నాగేశ్వరరావు (రోడ్లు, భవనాల శాఖ మంత్రి)**

వాస్తవానికి నాగేశ్వరరావు తెలుగుదేశం పార్టీ నాయకుడు. సత్తుపల్లి నుంచి 1885, 1994, 2009 విజయం సాధించారు. 2014లో బీఆర్ ఎస్ లో చేరి చంద్రశేఖర్ రావు ప్రభుత్వంలో రహదారులు, భవనాల శాఖ మంత్రిగా ఉన్నారు. 2016లో పలాయ్ నుంచి ఉప ఎన్నికల్లో గెలిచారు. ఎన్ టీ రామారావు, చంద్రబాబు, కేసీఆర్ వద్ద మంత్రి పదవులు నిర్వహించిన ఘనత ఆయనదే.




**పొంగులేటి శ్రీనివాస రెడ్డి ( నీటిపారుదల శాఖమంత్రి)**

వైఎస్ ఆర్ సీపీ టికెట్ నుంచి 2014లో ఖమ్మం లోక్ సభలో గెలుపొంది బీఆర్ ఎస్ లో చేరారు. 2019లో లోక్ సభ ఎన్నికలకు బీఆర్ ఎస్ ఆయనకు సీటు ఇవ్వలేదు. దీంతో రాహుల్ గాంధీ సమక్షంలో ఆయన కాంగ్రెస్ లో చేరారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలోని పలయిర్ నుంచి ఆయన గెలుపొందారు.



**కొండా సురేఖ ( స్త్రీ, శిశు సంక్షేమ శాఖ మంత్రి)**

డాక్టర్ వైఎస్ రాజశేఖర రెడ్డికి నమ్మకమైన అనుచరురాలిగా కొండా సురేఖ పేరు తెచ్చుకున్నారు. ఆయన మంత్రి వర్గంలో మాతా శిశు సంక్షేమ మంత్రిగా పనిచేశారు. 2009లో ఆయన మరణానంతరం ఆయన కుమారుడు జగన్మోహన రెడ్డిని సీఎం చేయనందుకు నిరసనగా ఆమె కాంగ్రెస్ కు రాజీనామా చేశారు. 2014లో ఆమె బీఆర్ ఎస్ లో చేరారు. 2018లో బీఆర్ ఎస్ టికెట్ ఇవ్వనందుకు ఆమె రిజైన్ చేసి కాంగ్రెస్ లో చేరారు. ప్రస్తుతం తూర్పు వరంగల్ నుంచి ఆమె గెలిచారు.



**జూపల్లి కష్ణారావు (పౌర సరఫరాల శాఖ మంత్రి)**

కష్ణారావు కొల్లాపూర్ నుంచి ఆరు సార్లు ఎమ్మెల్యేగా ఎన్నికయ్యారు. రాజశేఖర్ రెడ్డి, కిరణ్ కుమార్ రెడ్డిల హయాంలో మంత్రిగా పనిచేశారు. 2011లో ఆయన కాంగ్రెస్ ను విడిచి టీఆర్ఎస్ లో చేరారు. 2018లో మొదటిసారి ఆయన ఓడిపోయారు. 2023లో బీఆర్ ఎస్ ను వీడి కాంగ్రెస్ లో చేరి ఆపార్టీకి బలాన్ని చేకూర్చారు.

# రూ.216 కోట్ల విలువైన పనులకు భూమిపూజ



**రాజధాని వార్తలు, ఇంటర్నెట్ డెస్క్:** శ్రీ దుర్గామల్లేశ్వరస్వామి వార్ల దేవస్థానంలో రూ.216 కోట్ల విలువైన పనులకు భూమిపూజ నిర్వహించడంతో పాటు పలు అభివృద్ధి కార్యక్రమాలను ప్రారంభించిన సీఎం వైయస్.జగన్.

**అనంతరం కనకదుర్గ అమ్మవారిని దర్శించుకున్న ముఖ్యమంత్రి.**

సీఎం వైయస్.జగన్‌కు వేద ఆశీర్వచనం అందించిన వేదపండితులు.

దర్శనం అనంతరం ముఖ్యమంత్రి శ్రీ వైయస్.జగన్‌కు తీర్థప్రసాదాలు, అమ్మవారి చిత్రపటాన్ని అందించిన డిప్యూట సీఎం(దేవాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ, దుర్గగుడి చైర్మన్ కర్నాటి రాంబాబు, దేవాదాయశాఖ కమిషనర్ ఎస్. సత్యనారాయణ, దేవస్థానం ఈవో కెఎస్ రామరావు, వేదపండితులు.

కార్యక్రమంలో పాల్గొన్న హోంమంత్రి తానేటి వనిత, ఎమ్మెల్యేలు వెలంపల్లి శ్రీనివాసరావు, మల్లాది విష్ణు, ఎమ్మెల్సీ మహమ్మద్ రుహుల్లా, మహిళా కమిషన్ చైర్ పర్సన్ వాసిరెడ్డి పద్మ, విజయవాడ మేయర్ రాయన భాగ్యలక్ష్మి, ఇతర ప్రజాప్రతినిధులు, ఉన్నతాధికారులు.

Ayurved Consultation

Dr. Viswanath

9 3 9 3 9 9 0 1 3 8

